## క్లుప్తంగా

### ఉత్సవాలకు డీఎస్పీకి ఆహ్వానం



దోమకొండ: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న మార్కెండేయ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని డీఎస్పీ సోమనాథంను సద్మశాలి సంఘం నాయకులు ఆహ్వానించారు. అనంతరం ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరేని నర్సయ్య, నాయకులు మ్యాక నాగరాజు, బత్తిని సిద్దరాములు తదితరులు డీఎస్పీని సన్మానించారు.

### సీపీఐ సభ్యత్వ నమోదు ప్రారంభం



రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేటలో సో మవారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎల్. శరత్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు నిత్యావసర సరకుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని ధ్వజమెత్తారు. అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాల్రాజ్, మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్, గజ్జెల హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతుల్లేని నిర్మాణాలు ఆపాలి

దోమకొండ: మండలంలోని ముత్యంపేట ప్రభుత్వ పాఠశాల స్థలంలో అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని సోమవారం గ్రామస్థులు పంచాయితీ పాలకవర్గాన్ని కోరారు. మాజీ ఉపసర్పంచ్ నిర్మాణాలు చేపడుతున్నారని అక్కడ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్సై సుధాకర్ అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

### కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత



కామారెడ్డి టౌన్: బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ రెండేళ్ల క్రితం అకస్మాత్తుగా మృతి చెందిన కానిస్టేబుల్ ఎస్. పోశెట్టి కుటుంబానికి 2007 బ్యాచ్ తోటి కానిస్టేబుళ్లు చేయూతనిచ్చారు. ఇద్దరి పిల్లలకు భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా రూ. లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ బాండ్ను ఎస్పీ శ్రీనివాస్రెడ్డి సోమవారం కానిస్టేబుల్ భార్యకు అందజేశారు. కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అనోన్య పాల్గొన్నారు.

### మహిళల రక్షణ కోసం సఖి కేంద్రం



నస్రుల్లాబాద్: మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల హింసల నుంచి రక్షణ కల్పించేందుకు సఖి కేంద్రంలో ఐదు రకాల సేవలు అందిస్తున్నట్లు జిల్లా సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్.సాయమ్మ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బొమ్మన్దేవ్పల్లిలో జరుగుతున్న అల్లమా ప్రభు జాతరలో సఖి కేంద్రం అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. సఖి కేంద్రం సిబ్బంది, పోలీస్ శాఖ అధ్వర్యంలో అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.

### వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం



కామారెడ్డి అర్బన్/కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ఆలయంలో రేణుగా ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం వైభంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలో అమ్మవారి పల్లకీ ఊరేగించారు. మంగళవారం బోనాలు, బుధవారం ఎడ్లబండ్ల ప్రదర్శన ఉంటుందని గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

# ప్రజల హృదయాల్లో నేతాజీ



బీర్కూర్లో..



నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్



రామారెడ్డిలో..

సాక్షి, నెట్వర్క్: నిజమైన జాతీయవాదిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇప్పటికీ ప్రజల హృదయాల్లో జీవించి ఉన్నారని పలువురు పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం పలుచోట్ల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నేతలు, అధికారులు, ప్రజలు, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేతాజీ జయంతి సందర్భంగా జనవరి 23న కేంద్ర ప్రభుత్వం పరాక్రమదివస్గా ప్రకటించింది.



కామారెడ్డి నగరంలో బీజేపీ నాయకులు..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



భిక్కనూరులో..



మద్నూర్ మండలం మేనూర్లో..



పిట్లంలో..



బిచ్కుందలో..



లింగాపూర్లో..



నాగిరెడ్డిపేట మండలం చీనూర్లో..



తాడ్వాయిలో..



ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులు..

## కల్తీ కల్లు విక్రయిస్తే లైసెన్స్ రద్దు



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ పోతారెడ్డి

దోమకొండ: కల్తీ కల్లు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ పోతారెడ్డి పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది సర్కిల్ పరిధిలో 109 కల్తీ కల్లు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎక్సైజ్ నేరాలలో పదే పదే పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు జీవన్, జీవన్ తదితరులు ఉన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్ మాదిగ

భిక్కనూరు: రైతు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్ మాదిగ తహసీల్దార్ ప్రేమ్కుమార్ను కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం తహసీల్దార్ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నేతలు డొంకెని నర్సింలు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## హాథ్ సే హాథ్ జోడో జయప్రదం చేయాలి

సదాశివనగర్: నియోజకవర్గంలో ఈ నెల 26 నుంచి చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి వడ్డెపల్లి సుభాష్రెడ్డి నాయకులకు సూచించారు. సోమవారం మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడో యాత్ర సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని గడపగడపకు తెలియజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామారెడ్డి జెడ్పీటీసీ మోహన్రెడ్డి, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజయ్య, కవీన్, నరేశ్ గౌడ్, గౌసొద్దిన్, అశోక్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, జగ్గ బాల్రాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డెపల్లి సుభాష్రెడ్డి

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బస్టాండ్లో సిమెంట్ రోడ్డు వేస్తున్న కూలీలు

నిజాంసాగర్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. బస్టాండ్ గంతలమయంగా మారడంతో రూ. 18 లక్షలతో రోడ్డు పనులు చేపడుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బ్రహ్మగర్జనను విజయవంతం చేయాలి

సదాశివనగర్: హైదరాబాద్లో ఏప్రిల్ 23న నిర్వహించనున్న బ్రహ్మగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాయత్రి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు పాలోజ్యుల శ్రీనివాస్ శర్మ కోరారు. సోమవారం మండలంలోని మర్కల్ మల్లన్నగుట్ట వద్ద గాయత్రి బ్రాహ్మణ సంఘం 19వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర సిద్దాంతి, ఉపాధ్యక్షులు వైద్య ప్రభాకర్ శర్మ, శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ కిరణ్కుమార్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, జిల్లా ప్రధానకార్యదర్శి రాజన్న, తొగుట రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

## ఆధ్యాత్మికం

■ శివాలయంలో ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న మహారాజపోషకులు

కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శశికాంత్శర్మ, శ్రీనివాస్రావు ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. అనంతరం వెనిశెట్టి శ్రీనివాస్, పేర వెంకటేశం, ఆకుల సత్యనారాయణ మహరాజ పోషకుల ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, ఉరుదొండ నరేష్, నీలం సుధాకర్, చిన్నోళ్ల గోపాల్రావు, నీలం వెంకటి, పాత రాజులు, తన్నీరు శేఖర్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడులను అరికట్టాలి



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కామారెడ్డి టౌన్: ఉపాధ్యాయులు, ప్రజాస్వామికవాదులు, నాస్తికులపై జరుగుతున్న ముకదాడులను అరికట్టాలని భావప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో స్వేచ్ఛ కమిటీ సభ్యులు వేణుగోపాల్, సిద్దిరాములు ,ఆకుల బాబు, వెంకట్ గౌడ్, దుబాసి నరేందర్,సాయి గౌతమ్, ప్రకాష్ , జీవియం విఠల్, అరుణ్ ,సురేష్, సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, బామ్సెఫ్, బీఎంఎం, ఏవైఎస్, బీవీఎం, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ, టీపీటీఎఫ్, యూటీఎఫ్, బహుజన ఐక్యవేదిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి సన్మానం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని రేణుక ఎల్లమ్మదేవి ఆలయ ఉత్సవాల్లో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ భాస్కర్గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టగొని గోపిగౌడ్, వెంకట్గౌడ్ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు బాలరాజ్గౌడ్, హరికిషన్, రాజాగౌడ్, చంద్రాగౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించాలి

నస్రుల్లాబాద్(బీర్కూర్): అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీపీ తిలకేశ్వర్ రఘు సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన బీర్కూర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అనంతరం చిన్నారులతో కలిసి ఆయన అక్కడే భోజనం చేశారు.

## ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం

● ఎల్లారెడ్డిలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



బీర్కూర్లో..



పిట్లం వేడుకల్లో పాల్గొన్న భక్తులు



కామారెడ్డి కన్యకా పరమేశ్వరి ఆలయంలో..

కామారెడ్డి అర్బన్/ఎల్లారెడ్డి రూరల్ /పిట్లం/ బీర్కూర్: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం కామారెడ్డి వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన ర్వహించారు. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్, అశోక్, కూర శ్రీనివాస్, ఎల్లారెడ్డిలో ఆ సంఘం అధ్యక్షుడు ముత్యపు సుదర్శన్, కార్యద ర్శి ఓర విఠల్, కోశాధికారి ఉప్పల సంతోష్, పిట్లంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొడ్ల రాజు, యువజన అధ్యక్షుడు గంగ సందీప్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు మంచి శశిధర్, మహిళ అధ్యక్షురాలు ఉడుగుల ప్రేమలమ్మ, పట్టణ ఉపాధ్యక్షుడు రెడ్డిశెట్టి ప్రసాద్, కోశాధికారి విఠల్, మండలి ప్ర శాంత్, బెజగం నర్సిహులు, సుజాత, పద్మ, రానిమ్మ, బెజగం వనితమ్మ, బీర్కూర్లో నిర్వహించిన కార్యక్రమంలో కొట్టూరి హన్మండ్లు గుప్త, వీరయ్య గుప్త, వేముల సంతోష్, మహజన్ గోపినా థ్, సంతోష్, దారం నాగరాజు, కొట్టూరి ప్రవీణ్, జగదీష్ పాల్గొన్నారు.

## క్రీడా సమాచారం

■ మరిన్ని విజయాలు సాధించాలి



విద్యార్థులతో వైస్ ఎంపీపీ, సర్పంచ్

బీబీపేట: జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో వ్యక్తిగత, ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన జనగామ విద్యార్థులను సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు అభినందించి ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



మద్నూర్లో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కార్యక్రమంలో సర్పంచ్ పాత రాజు, వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్రెడ్డి, ఏఎస్సై సదాశివరావు, సాయికుమార్, ఉపాధ్యాయుడు పాత బాబు, శ్రీనివాస్, రాజబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

■ పాఠశాలల్లో ఆటల పోటీలు

మద్నూర్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండలంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.



కొమలంచలో..

కబడ్డీ, ఖోఖో, స్కిప్పింగ్, రన్నింగ్, మ్యూజికల్చైర్ తదితర ఆటల పోటీలు సోమవారం నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులు అందజేయనున్నారు.

నిజాంసాగర్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. దీంతో ఆయా పాఠశాలల్లో క్రీడల సందడి నెలకొంది.

## సమాచారం..

■ నేడు ఎల్లారెడ్డికి స్పీకర్ పోచారం రాక

ఎల్లారెడ్డి: పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ కాశీ నారాయణ ప్రమాణ స్వీకారానికి స్పీకర్ పోచారం, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరవుతారని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు.

■ మండలపూజ..

బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ గ్రామ మార్కండేయ మందిరంలో మంగళవారం మండల పూజామహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సుప్రభాతసేవ, ఫల పంచామృతాభిషేకం, పీఠపూజ, హోమం ఉంటుందన్నారు.

■ మండల సమాఖ్య సమావేశం

తాడ్వాయి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీఎం రవీందర్ తెలిపారు.

■ 25న మెంగారంలో రక్తదాన శిబిరం

కామారెడ్డి అర్బన్: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 25న లింగంపేట మండలం మెంగారంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రెడ్క్రాస్, ఐవీఎఫ్ల సమన్వయకర్త, కామారెడ్డి వాసవీ క్లబ్ అధ్యక్షుడు బాలు ఒక ప్రకటనలో కోరారు.

■ నేడు బాన్సువాడ బంద్కు పిలుపు

బాన్సువాడ టౌన్: హిందు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడ బంద్కు పిలుపునిచ్చారు. ఆస్పత్రిలో పని చేస్తున్న ఓ అమ్మాయిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని ఓ వ్యక్తి నమ్మించి గర్భవతిని చేసిన మోసం చేశాడని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించనున్నారు. బంద్కు అనుమతి లేదని సీఐ మహేందర్రెడ్డి వెల్లడించారు.

## సంక్షిప్తం..

**చెక్ డ్యాం పనులు ప్రారంభం**

లింగంపేట: మండలంలోని కొయ్యగుండు తండా పంచాయతీ పరిధిలోని వాగులో చెక్ డ్యాం నిర్మాణం పనులను రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ పులగం రాజు సోమవారం ప్రారంభించారు. రిలయన్స్ సహకారంతో చెక్ డ్యాం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**బాధ్యతల స్వీకరణ**

లింగంపేట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మైనారిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్గా జయరాజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఈవో రామస్వామి, ఎంపీడీవో మల్లికార్జున్రెడ్డి, మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్రాములు, ఎంపీవో ప్రభాకరచారి పాల్గొన్నారు.

**స్వామీజీ భిక్షాటన**

బిచ్కుంద: శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బిచ్కుంద బండయప్ప మఠం పీఠాధిపతి శ్రీ సోమయప్ప స్వామిజీ సోమవారం మిషన్కల్లాలిలో భిక్షాటన చేశారు. భక్తుల నుంచి డబ్బు, బియ్యం, ఇతర ధాన్యాన్ని సేకరించారు.

**పశు పోషణపై అవగాహన**

భిక్కనూరు: మండలంలోని మోటాట్పల్లి గ్రామంలో పశు పోషణపై రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ రిసోర్సు పర్సన్ రాజేశ్వర్, ప్రతినిధులు రాజేశ్వర్, భూపతి పాల్గొన్నారు.

**కాలభైరవుడి హుండీ లెక్కింపు**

రామారెడ్డి: మండలంలోని ఇసన్నపల్లిలో వెలసిన శ్రీకాలభైరవుడి హుండీని సోమవారం లెక్కించారు. 4 నెలలకు సంబంధించి హుండీ లెక్కించగా రూ. 7.58 లక్షలకు పైగా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ప్రభుగుప్తా తెలిపారు.

**30 వరకు రేషన్ బియ్యం పంపిణీ**

బాన్సువాడ రూరల్: రేషన్ బియ్యం 30వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. డీలర్లు సమయపాలన పాటించాలని సూచించారు.

**నేటి నుంచి ప్రాక్టికల్ తరగతులు**

కామారెడ్డి అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి వచ్చే నెల 6 వరకు నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి అధ్యయన కేంద్రం సమన్వయకర్త రాజ్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.